


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 04, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## కళ్ల ముందే కాంగ్రెస్ గెలుపు, నా మెజారిటీ కనిపిస్తోంది

- పాలేరులో నాకు... రాష్ట్రంలో కాంగ్రెస్‌కి అధికారం ఖాయం
- మీ దగ్గర దోచుకున్న డబ్బే మీకు పంచేందుకు కందాల సిద్ధమయ్యాడు
- అవి మీవే.. తీసుకొని హస్తానికి ఓట్లు వేయండి
- కూసుమంచి మండలం ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి



కూసుమంచి-కెరటం న్యూస్:

నా కళ్ల ముందే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు.. నా మెజారిటీ కనబడుతుంది. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, అగ్రహారం, నేలపట్ల, వెంకటాపురం, కోక్యాతండా, లోక్యా మిగతా 2లో..



## తుమ్మల దూకుడు

- రాష్ట్రంలో తొలి నామినేషన్ దాఖలు

ఖమ్మం-కెరటం న్యూస్:

సీనియర్ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు దూకుడు పెంచారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన అరగంటలోనే తన నామినేషన్ దాఖలు చేసి ఔరా అనిపించారు. శుక్రవారం ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి నామినేషన్ దాఖలైంది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖమ్మంలో ఫస్ట్ నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. దీంతో ఇవాళ ఆయన మిగతా 2లో..



## ఫలించిన తాతా మంత్రం

### జిల్లా ప్రగతిలో ఆయన ప్రత్యేకం

- మూడు ఎన్నికల సభల సక్సెస్‌తో సీఎం మనసు గెలిచిన ఎమ్మెల్సీ
- రేపు 5న ఖమ్మం గుమ్మంలో మరో భారీ సభ
- సీనియర్లు పార్టీని వీడినా గులాబీ గుభాళింపుకు యత్నం..
- 2023 ఎన్నికల్లో పదికి పది స్థానాలే లక్ష్యంగా గురి..
- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా తాతా మధు సక్సెస్

4



## నా కళ్ల ముందే కాంగ్రెస్ గెలుపు..

# నా మెజారిటీ కనబడుతోంది

(మొదటిపేజీ తరువాయి..)

తండా, తురకగూడెం, కిష్టాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ డప్పు చప్పుళ్లు, కోలాటం నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్దీ బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమవుతూ వస్తుందని విమర్శించారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో పాలేరులో తాను... రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని జోస్యం చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక సోనియమ్మ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలనగానే బీఆర్ఎస్ పార్టీ నేతలు డబ్బు సంచులతో బయలుదేరారని విమర్శించారు.



అదే కోవలో కందాల కూడా డబ్బులతో పాలేరు వాసులను మభ్యపెట్టేందుకు సిద్ధమయ్యాడని విమర్శించారు. అవి మీవే... వాటిని తీసుకొని హస్తానికి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్... పాలేరులో కందాల చెంప చెల్లుమనిపించేలా తీర్పుండాలన్నారు. దళితులను, బీసీలను, గిరిజనులతో పాటు అన్ని వర్గాల వారిని మభ్యపెట్టిన హీనుడు కేసీఆర్ అని విమర్శించారు. మహిళలకు, వృద్ధులకు, నిరుద్యోగులకు, వికలాంగులకు, రైతులతో పాటు అన్ని వర్గాల వారికి న్యాయం ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవిలో ఉన్నవారు, మరికొంత మంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మల దూకుడు

(మొదటిపేజీ తరువాయి..)

రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇప్పటికే ఖమ్మం నియోజకవర్గం లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న తుమ్మల తాజాగా ఖమ్మంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే రాష్ట్రంలో మొట్టమొదటి నామినేషన్ దాఖలు చేసి తన లక్ష్యం ఏంటో ప్రత్యర్థులకు చూపించారు. కాగా శుక్రవారం నుండి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నవంబర్ 13 వరకు నామినేషన్ల పరిశీలించనున్నారు.

# కాంగ్రెస్‌లో మరింత జోష్

- మధిర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా నాయకుల పనితీరు..
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో వెళ్లేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం?

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

మండలంలో కాంగ్రెస్ మరింత జోష్‌లో ముందుకు వెళుతుంది. మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితులు వస్తుండడం ఇదే సమయంలో ఆ పార్టీ యంత్రాంగం మరింత జోష్‌తో ఉన్నారు. ఈ నేపథ్యంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సీఎల్పీ నేత భట్టి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తున్నారు. నాయకులు స్థానికంగానే ఉంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల ప్రచారంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే సంవత్సర కాలంలోనే ప్రకటించిన హామీలను తప్పక నెరవేరుస్తుందని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని తెలుపుతూ ప్రచారం మరింత జోరుగా సాగిస్తున్నారు. అదేవిధంగా ఇతర పార్టీల నాయకులపై చేరికల దృష్టి కూడా పెట్టారు. ఇతర పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి భారీగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.? ఇదే సమయంలో వివిధ పార్టీల అసంతృప్తి నేతలపై మండల కాంగ్రెస్ నేతలు దృష్టి సారించారు. వివిధ పార్టీల అసంతృప్తి నేతలను బుజ్జగించి కాంగ్రెస్‌లోకి చేర్చుకునేందుకు మండల కాంగ్రెస్ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారు. మరోవైపు పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలను కూడా నియమించారు. మండలంపై జిల్లా కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా



నాలుగో సారి మధిర నియోజకవర్గం లో భట్టి విక్రమార్క గెలుపుతో విజయ డంకా మోగించి కాంగ్రెస్ పాగా వేయాలలే లక్ష్యంతోనే నాయకులు పనిచేస్తున్నారు. భట్టి విక్రమార్క గెలుపుతో మధిర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి ఆదరణ కూడా బాగా కనిపిస్తున్నట్లు మండలంలోని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు పాగా వేస్తున్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉండి వేరే పార్టీలో వెళ్లిన వారిని మరల పార్టీలో చేర్చుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే పలువురు నేతలు రావడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరి కొంతమంది బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం ? భట్టి అనుచరులకు పొంగులేటి, తుమ్మల అనుచరులు తోడవడంతో కాంగ్రెస్ లో మరింత ఊపందుకున్నదనీ పలు పార్టీల నేతలలో చర్చ మొదలైంది. దీనితో నాలుగోసారి మధిర గడ్డపై భట్టి గెలుపు ఖాయమని పలు పార్టీల నాయకులు అంటున్నారు. నాలుగోసారి భట్టి గెలుపుతో నియోజకవర్గానికి మరలా మంచి రోజులు వస్తున్నాయని పలువురు నేతలు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోకాంగ్రెస్ ముఖ్య నేతలు భట్టి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీలో గుర్తింపు లేదని కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు మండలంలో చర్చసాగుతోంది. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అసమ్మతిగా ఉంటూ ఆ పార్టీలో తగిన గుర్తింపు రావడం లేదని నిరాశతో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని సమాచారం. ఇదే క్రమంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటుండడం బిఆర్ఎస్ పార్టీ నాయకులలో మరింత అసంతృప్తి పెరిగిందని ఆ పార్టీ నాయకులలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ అసమ్మతి నేతలతో చర్చిస్తున్నారని మండలంలో చర్చించుకుంటున్నారు. ప్రధానంగా మండలంలో బీఆర్ఎస్ పార్టీలో పలువురు నాయకులు, కార్యకర్తలు గృహలక్ష్మి, దళిత బంధు విషయంలో తీవ్ర నిరాశతో ఉన్నట్లు సమాచారం.? బీఆర్ఎస్‌లో గల అసమ్మతి నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ నేతలలో జోరుగా చర్చ నడుస్తుంది. బిఆర్ఎస్ లో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న వారంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారనేది ప్రతి ఒక్కరి నోట మాట. రానున్న రోజుల్లో మండలంలో పలువురు బిఆర్ఎస్ ముఖ్యనేతలు కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం నడుస్తుంది.ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం సైతం బీఆర్ఎస్ అసంతృప్తి నేతలకు గాలం వేస్తున్నట్లు మండలంలో చర్చ.ఏదేమైనా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా మధిర నియోజకవర్గంలో నాలుగోసారి మధిర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం అంటూ కాంగ్రెస్ నాయకులు మరింత జోష్ తో ప్రచారంలో ముందుకు వెళుతున్నారు.




# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన లింగాల కమల్ రాజు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన పలు కుటుంబాలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ...కెసిఆర్ ప్రవేశపె డుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బోనకల్ గ్రామ గిరిజన కాలనీకి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి రావడం చాలా సంతోషమన్నారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా, బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాస రావు, బిఆర్ఎస్ గ్రామపార్టీ గ్రామ కార్యదర్శి తేళ్ళూరి రమేష్, బోనకల్ గ్రామ రైతుబంధు కన్వీనర్ మోర్ల నరసింహారావు, బోనకల్ మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు ,భూక్యా సైదా(గూర్కా ), బానోత్ మురళి, గుగులోత్ శ్రీను, భూక్యా శ్రీను, బానోతు రాజు, గోంగూర రమేష్, గంగుల పుల్లయ్య,మాజీ ఎంపిటిసి మందా హైమావతి, అంతోటి జమలమ్మ , పార్టీలో చేరిన వారు బాదావత్ నాగేశ్వరరావు, భూక్య కుమార్ సింగ్, తేజావత్ సక్రు, బాదావత్ సాంబ, బాదావత్ వెంకటకృష్ణ, బాదావత్ దుర్గాప్రసాద్, గుగులోత్ శేఖర్, కోట మురళి,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొనారు.

## రేపు సీపీఎం వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం

**వైరా,కెరటం న్యూస్:** సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం నవంబర్ 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వైరా పట్టణంలోని మధు విద్యాలయం నందు జరుగుతుందని సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ ఇన్చార్జి భుక్యా వీరభద్రం తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర సుధాకర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. వైరా నియోజకవర్గం పరిధిలోని వైరా, ఎన్కూర్, కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు మండలాలకు చెందిన మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# 10న మధిరలో సీపీఎం నామినేషన్

## హక్కుల కోసం పోరాడే ఎర్రజెండాను ఆదరించండి

## చింతకాని మండల కార్యదర్శి మడుపల్లి



**చింతకాని-కెరటం న్యూస్:**

నవంబర్ 10న మధిర అసెంబ్లీ నియోజక వర్గంలో సిపిఐ(ఎం) పార్టీ నామినేషన్ దాఖలు చేయనుందని పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు పేర్కొన్నారు శుక్రవారం చింతకాని సిపిఐ(ఎం) మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసగించిన పార్టీలకు మళ్లీ ఓటు అడిగే అర్హత లేదన్నారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసగించినటువంటి బూర్జువా పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కుట్రలతో ఎంతో కాలం అధికారం చలాయించలేరని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా గొంతుకకు ఓటు వేసి బూర్జువా పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండా నీడలో రావాలని కోరారు. నవంబర్ 10న మధిర లో జరిగే నామినేషన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ,మండల కమిటీ సభ్యులువత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకట నరసయ్య ఆలస్యం రవి రాచబంటి రాము,,కాటబత్తిని వీరబాబు,,పంగా గోపయ్య,పులి యజ్ఞనారాయణ ,బల్లి చిన్నవీరయ్య,వాకా సీతారామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రేపు జరిగే ప్రజా ఆశీర్వాద సభను

# విజయవంతం చేయండి

## బీఆర్ఎస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణచైతన్య

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈ నెల ఐదో తేదీ (రేపు) జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ఈ నెల ఒకటో తేదీన సత్తుపల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఐదో తేదీ సభను విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పదికి పది స్థానాలు గెలుచుకుని బీఆర్ఎస్ సత్తా చాటుదామని అన్నారు. ఇందుకు గాను ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సమన్వయ కమిటీ కీలక బాధ్యత పోషించాలని అన్నారు. నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. విలేకరుల సమావేశంలో సమన్వయ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, సభ్యులు పల్లా రాజశేఖర్,పులిపాటి ప్రసాద్, ఆకుల మూర్తి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనం కరపత్రం, వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



మాలమహానాడు ఆధ్వర్యంలో ఈనెల 15వ తారీఖున టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాన్ని, గోడపత్రికను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా.. పల్లా రాజశేఖర్, గుంతెటి వీరభద్రం,దామల్ల సత్యనారాయణ,వరద నరసింహారావు, ముడుసు జాకోబ్, లింగాల రవికుమార్,తొగారు భాస్కర్, కాళంగి దయానంద్, ముడుచు జాకోబ్, పెరంపల్లి నాగార్జున, దామల్ల రవి, కొట్టే పాపారావు, కొండా సంజీవరావు, ఏబి ప్రసాద్, రోడ్డ శివయ్య, కుమ్మరి గోపీచరణ్ హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. "వర్గీకరణ వద్దు, రాజ్యాధికారం ముద్దు".అనే నినాదంతో పోస్టర్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తుంపర్ శివ,బాలరాజు, ఉల్లోజు రమేష్, వేము శ్రీనివాస్, శ్రీను, బిక్షపతి, పల్లె ఉపేందర్, కనకయ్య, చింతమల్ల గురుమూర్తి,పిల్లి వెంకటేశ్వర్లు, కామా సంపత్, కామా అనిత, మైపా స్వాతి, జెట్టి నవీన్ బాబు,మద్దెల విజయ్, కొట్టే నాగేంద్రబాబు, రవి, డాక్టర్ ఎంఎస్ చిన్ని, మోటబోతుల బాబురావు,సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## భాగం రాకేష్ పుట్టినరోజు సందర్భంగా

# అన్నదానం..

**మధిర-కెరటం న్యూస్:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో ప్రజా క్షేమమే ధ్యేయంగా ప్రజల బాగోగులే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గోవిందపురానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భాగం రాకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన రాకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . అదేవిధంగా బోనకల్లు లో ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానము చేయటం జరిగినది వృద్ధాశ్రమ నిర్వాహ కులు భాగం రాకేష్ కి కృతజ్ఞతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భాగం రాకేష్ తండ్రిగారైన భాగం రాధాకృష్ణ భాగం నాగేశ్వరరావు కావూరి వెంకట్రావు భాగం పాపారావు మొదలగు వారు పాల్గొన్నారు.



# ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

- వాడవాడలా గడపగడపకు కాంగ్రెస్..
- సంక్షేమ పథకాల ఆరోగ్యారంటీల కార్డులు

**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-నవంబర్ 3:**

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఎకకాలంలో పంట రుణ మాఫీ చేస్తుందని జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కను బుద్ధి దేవ అన్నారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పోదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారంకే లక్ష్మీపురం గ్రామంలో తుక్కుగూడ లో జరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్తు ఆయన ప్రజలకు వివరించారు మహాలక్ష్మి పథకం ద్వారా కుటుంబంలో మహిళకు నెలకు 2500 రూపాయల నగదు,మహిళలకు ఆర్టీసీ బస్సుల లో ఉచిత ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి ఆర్థిక సహాయం,వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్,వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం గృహ జ్యోతి పథకం ద్వారా గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం. యువ వికాస పథక%శీ% ద్వారా విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు. చేయూత పెన్షన్ ద్వారా ఆసరా పెన్షన్ 4000 రూపాయలకు పెంపు. ఈ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని అని టీపీసీసీ అధ్యక్షులు పెద్దలు అనుముల రేవంత్ రెడ్డి , సీయల్పి నేత పెద్దలు భట్టి విక్రమార్క గార్లు సంతకం పెట్టి హామీ ఇచ్చారు అని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు



# ఫలించిన తాతా మంత్రం



## జిల్లా ప్రగతిలో ఆయన ప్రత్యేకం..

- మూడు ఎన్నికల సభల సక్సెస్‌తో సీఎం మనసు గెలిచిన ఎమ్మెల్సీ
- రేపు 5న ఖమ్మం గుమ్మంలో మరో భారీ సభ
- సీనియర్లు పార్టీని వీడినా గులాబీ గుభాళింపుకు యత్నం..
- 2023 ఎన్నికల్లో పదికి పది స్థానాలే లక్ష్యంగా గురి..
- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా తాతా మధు సక్సెస్

వనం నాగయ్య-కెరటం న్యూస్:

**కోట్ల గొంతులను ఏకం** చేసిన జెండా ఆయన అజెండా.. కేసీఆర్ ఎగరేసిన గులాబీ జెండాతోనే పేదలకు అండాదండా అని ఆయన నమ్మిన విలువైన సిద్ధాంతం.. చీకట్లను తొలగించిన చిరుదీపంలాంటి ఆ జెండా నీడన నిజమైన నాయకుడిగా, కార్యకర్తగా, ప్రజా ప్రతినిధిగా ముందుకు సాగుతున్న ప్రస్థానం.. పార్టీ కీలక బాధ్యతలు తీసుకున్న తర్వాత జరిగిన అన్ని రకాల ఎన్నికల్లో తిరుగులేని విజయ యాత్ర.. అమరవీరుల ఆశయాల ప్రతిరూపమైన గులాబీ జెండాను సగర్వంగా రెపరెపలాండిన చతురత ఆయనది.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2014, 2018 ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాలను కూకటి వేళ్లతో పెకిలించి, ప్రస్తుత ఎన్నికల్లో పదికి పది స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అలుపెరగని రథసారధి ఆయన.. బీఆర్ఎస్‌లో ఇన్ని బాధ్యతలు మోస్తున్నది ఎవరనేది ఇప్పటికే మీకు అర్దమై ఉంటుంది.. ఆయనే బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ తాతా మధుసూదన్. ఎన్నారై గా ఉంటూ తెలంగాణపై మమకారంతో తెలుగు గడ్డపై తన ప్రజలకు సేవ చేయాలన్న తపనతో స్వదేశానికి తిరిగి వచ్చి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఖమ్మం జిల్లా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న తాతా మధు నాయకత్వంపై సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించారంటే అతిశయోక్తి కాదు.

### బంగారు తెలంగాణకు బాటసారిలా..

బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్ తాను ఖమ్మం జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన తరువాత జరిగిన అన్ని రకాల ఎన్నికల్లోనూ స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పార్దసారథి, ఎమ్మెల్యేల సహకారంతో గులాబీ జెండాను రెపరెపలాడిరచారు. ప్రధానంగా ప్రతిష్టాత్మకమైన సింగరేణి ఎన్నికలు, డీసీసీబీ, ఎమ్మెల్సీ, పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, డీసీసీబీ, తదితర అన్ని రకాల ఎన్నికల్లోనూ అధిక స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచేలా ఎత్తుగడలు వేసి సక్సెస్ అయ్యారు. త్యాగాల తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం కేసీఆర్ చేపట్టిన యజ్ఞంలో తాన పాత్ర పోషిస్తూ సీఎం అడుగుజాడల్లో ముందుకు కదులుతున్నారు.



### జోడు గుర్రాల్లా మంత్రి, ఎమ్మెల్సీ...

2014,2018 శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు విలక్షణమైన తీర్పును ఇచ్చినా సీఎం కేసీఆర్‌కు పిరిస్థితులు వివరించి మంత్రి పువ్వాడతో కలిసి జోడు గుర్రాల్లా మంచి సమన్వయంతో జిల్లా ప్రగతిని జట్ స్పీడ్‌తో దూసుకెళ్లేలా చేశారు. ఇటీవల జిల్లాకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ, తదితర కీలక ప్రాజెక్టుల మంజూరులో మంత్రి పువ్వాడతో కలిసి అవిశ్రాంతంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ఖమ్మం బాస్‌కు గులాబీ శ్రేణుల్లో క్రేజ్ పెరుగుతోందని చెప్పడంతో అతిశయోక్తి లేదు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన ప్రాంతాలనుండి తాను చూసిన అభివృద్ధిని తన ప్రాంతంలోని ప్రజలు కూడా ఆస్వాదించాలని తపనపడే తాతా మధు సూదన్ ఎలాంటి ఆడంబరం లేని, నిఖార్సయిన ఖమ్మం జిల్లా గులాబీ సైన్యాధ్యక్షునిగా తన ప్రస్థానం విజయవంతంగా కొనసాగిస్తున్నారు. అందుకే అన్ని అంశాలను గుర్తించిన సీఎం కేసీఆర్ తాతా మధుసూదన్‌కు అనేక రకాల టాస్క్‌లు అప్పగించడానికి ఏమాత్రం ఆలోచించరనే చర్చ ఉంది.

### సీఎం మనసు గెలిచిన తాతా మంత్రం..

ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన పరిణామాలు పెద్ద తుపాన్‌నే సృష్టించాయి. ప్రధానంగా సీనియర్ మంత్రిగా ఉన్న తుమ్మల, మాజీ ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. ఇది పార్టీకి ఒక విధంగా పెద్ద కుదుపే అయినా తాతా మధు తన భుజాలపై ఉన్న గురుతర బాధ్యత లను ఏమాత్రం చెదిరిపోకుండా సీఎం కేసీఆర్ సహా పార్టీ పెద్దలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేసేదిశంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఖమ్మం జిల్లాలోని పాలేరు, సత్తుపల్లి, ఇల్లందు నియోజకవర్గాల్లో జరి గిన ప్రజా ఆశీర్వాద సభలు దిగ్విజయం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందుకు గాను జిల్లాలోని మంత్రి పువ్వాడ అజయ్‌తో కలిసి తాతా మధు సూదన్ అవిశ్రాంతంగా పనిచేశారు. సీఎం కేసీఆర్ సభకు హాజరైన జనాలను చూసి తాతా మధు, మంత్రి పువ్వాడపై ప్రశంసల జల్లు కురిపించారంటే అతిశయోక్తి కాదు. రేపు ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తాతా మధు మంత్రం మరింత విజయవంతం కావాలని కష్టపడుతున్నారు.





### పదికి పది గెలుస్తున్నాం..

**తాతా మధు (బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు)**

**త్వరలోనే జరిగే** ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది స్థానాలు గెలుస్తున్నాం. మా అభ్యర్థులు భారీ మెజారిటీ సాధిస్తున్నారు. పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన సభలకు సునామీలా కార్యకర్తలు తరలివచ్చి, మా లక్ష్యం ఏంటో గుర్తుచేశారు. ఒకరిద్దరు పార్టీని వీడినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చిన నష్టం ఏమీ లేదు. వారున్నా గత ఎన్నికల్లో ఓటమే చెందాం. దేశంలోనే మరెక్కడా లేని సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తోంది. ఆ పథకాలే మా అభ్యర్థుల గెలుపుకు శ్రీరామ రక్ష. రేపు ఖమ్మంలో జరిగే సీఎం బహిరంగ సభకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావడా నికి సిద్ధంగా ఉన్నారు.



## తెల్లం వెంకట్రావు గెలుపులో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి



**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-నవంబర్ 3:**

దుమ్ముగూడెం మండల వాసి భద్రాచలం నియోజకవర్గం విద్యావంతుడైన ఆదివాసి బిడ్డ పేదల వైద్యులు భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపులో ప్రతి కార్యకర్త బాగాస్వామి కావాలని బి ఆర్ ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు ఆ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం మండలకేంద్రమైన లక్ష్మీనగరం పార్టీకార్యలయంలో పార్టీ మండలకార్యదర్శి కణితి రాముడు అధ్యక్షతన జరిగింది ఈసమావేశంలో అన్నే సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మండలంలో ప్రతి ఇంటికి తెలంగాణా ప్రభుత్వం రైతుబంధు. రైతు భీమా. కళ్యాణాలక్ష్మి సాధిముభారక్.దళితబంధు.కులవృత్తులవారికి బిసి బంద్.రైతుసోదరులకు 24గంటల ఉచిత త్రీఫెస్ కరెంట్ . పొడు సాగుదారుల చిరకాల సమస్య అయిన పొడుభూములకు పట్టాలిచ్చిన ఘనత ముఖ్యమంత్రి కే సి ఆర్ ప్రభుత్వం దేనని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమపథకాలు కొనసాగాలి అంటే స్థానికుడు ఈప్రాంత వాసి ఈప్రాంత ప్రజల కష్టసుకాలను స్వయంగా చూసినవేక్తి ఏ గ్రామానికి ఏది అవసరమో తెలిసిన వెక్తి కి ఓటువేసి గెలిపిస్తే ఈ. ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించి డాక్టర్ తెల్లం వెంకట్రావు కారుగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎన్నారై కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి ఓటరులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మీ. జెడ్పిటిసి తెల్లం సీతమ్మ.పార్టీ అధికార ప్రతినిధి ఎండి జానిపాషా.పార్టీ ఉపధ్యక్షులు తునికి కామేష్.అపక వీర్రాజు. సర్పంచులసంగం అధ్యక్షులు ఇర్పా చంటి.సర్పంచులు కాటేబోయిన వెంకటేశ్వర్లు.సోడే కొండయ్య.తెల్లం రామకృష్ణ.సరియం సీతారాం. తెల్లం రామకృష్ణ,సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాస రావు, అల్లాడి, వెంకటేష్, జీలకర్ర గంగరాజు కుంజ నాగేశ్వరావు, పోడియం సుబ్బారావు మొతుకురి. శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేసే

# సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

### సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపు

**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-నవంబర్ 3:**



ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ములక పాడు సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పోడు భూముల పోరాటంలో సిపిఎం కార్యకర్తలు అనేక సార్లు జైలు జీవితం గడిపారని కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి కార్యకర్తలను నిర్బంధించారని ఆ పోరాటాల ఫలితంగానే నేడు ప్రభుత్వం దిగివచ్చి పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చిందని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో పది సార్లు ఎమ్మెల్యే ఎన్నికలు జరిగితే 8సార్లు ఎర్ర జెండా విజయం సాధించిందని కుంజా బోజ్జి, సున్నం రాజయ్య అవినీతికి తావు లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి నీతి నిజాయితీగా ప్రజలకు సేవలందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతులుగా నిలిచారని ప్రజలకు పారిపాలన అందించారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తునికాకు బోనస్ ప్రజలకు ఇప్పించడంలో సిపిఎం కీలక పాత్ర పోషించిందని అన్నారు. శ్రామిక వర్గ ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండదండగా నిలబడి కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్, బి.రమేష్, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, మర్మం సమ్మక్క, వాగే ఖాదర్ బాబు, సోయం వీర్రాజు, సరియం ప్రసాద్, మహమ్మద్ బేగ్, గుడ్ల సాయి రెడ్డి, బొల్లి సత్యనారాయణ, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు పూనం కనకదుర్గ, మీడియం జయ, తోరం తిరుపతిరావు, కూరం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

---

## ప్రణాళిక బద్ధంగా ప్రచారానికి వెళ్ళాలి

- బీఆర్ఎస్ పార్లమెంట్ స్థాయి సమన్వయ సమావేశంలో ఎంపీ నామ

**ఖమ్మం-కెరటం న్యూస్:** ఎన్నికల ప్రచారం ప్రణాళిక బద్ధంగా జరగడానికి అవసరం ఆయన కార్యాచరణ అన్ని స్థాయిల్లో ఉండే విధంగా తగిన సూచనలు చెయ్యాలి అని గురువారం రాత్రి నగరం లోని తెలంగాణ భవన్ లో అర్జే సి కృష్ణ అధ్యక్షత న జరిగిన ఖమ్మం పార్లమెంట్ స్థాయి బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశం నిర్ణయం చేసింది.సి ఏం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సమావేశం ధన్యవాదాలు తెలిపింది. 5 వ తేదీన ఖమ్మం ,కొత్తగూడెం ల లో జరిగే ముఖ్యమంత్రి కేసి అర్ సభలు కు భారీ జన సమీకరణ లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన. ఎంపి నామ నాగేశ్వర రావు మాట్లాడుతూ అన్ని స్థాయిల్లో నిరంతర సమీక్ష చేసి, సూచనలు చెయ్యాలి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 10 అసెంబ్లీ స్థానాలు బి ఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారు అని అన్నారు మెజార్టీ లక్ష్యం గా ప్రతి ఒక్కరు పని చేయాలన్నరు కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ లో అమలు అవుతున్న పథకాలు , లబ్ది పొందిన వారి వివరాలు.మూడవసారి ముఖ్య మంత్రిగా కేసి ఆర్ సార్ ప్రమాణం చెయ్యగానే అమలు చెయ్యడానికి సిద్ధం చేసిన మ్యాన్ ఫెస్ట్ గురించి ప్రతి ఓట రుకు వివరించాలి అన్నారు.ప్రచార కార్యక్రమం వివరాలు ప్రసార మాధ్యమాలు ద్వారా తెలపాలని అన్నారు సమావేశం లో ఏండి ఖమర్, చింత నిప్పు కృష్ణ చైతన్య, చిత్త రు సింహాద్రి యాదవ్,బోయిన పల్లి కృష్ణ మూర్తి, పులిపాటి ప్రసాద్ , డోకుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



---



## సీపీఎం నియోజకవర్గ ఎన్నికల

# సన్నాహక సమావేశం

### గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేయాలని నాయకులకు సూచన

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

మండల పరిధిలోని జానకిపురం ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, సిఐటియు జాతీయ కార్యదర్శి సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు హాజరైనారు. ఈ పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో సిపిఎం పార్టీ 17 నుంచి 24 స్థానాలలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని, మధిర నియోజకవర్గ అభ్యర్థి పదవ తారీకు నామినేషన్ వేస్తారని, ఈ నామినేషన్ కార్యక్రమానికి జన సమీకరణ బాగా చేయాలని మండల సిపిఎం నాయకులకు సూచించారు. పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఇక్కడకు హాజరైన వారందరూ పార్టీ నిర్మాణం కలిగిన నాయకులని మన అభ్యర్థి గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ బూర్జువా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బు కంటే కమ్యూనిస్టుల ప్రజా ఉద్యమాలు చాలా గొప్పవని ,సిపిఎం కొనసాగించిన వివిధ ఉద్యమాల గురించి ప్రజలకి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

---

# ప్రేమజంట ఆత్మహత్య

### జరిగిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**



మండలానికి చెందిన ఇద్దరు ప్రేమికులు గురువారం రాత్రి వైరా రిజర్వాయర్ ఆనకట్ట పై చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెందిన ప్రేమికులు బోనకల్ మండలానికి చెందినవారుగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే : రాపల్లి గ్రామానికి చెందిన చింతల సుమంత్ (20) బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఐశ్వర్య (17) గత కొన్ని రోజులుగా ప్రేమించుకుంటున్నారు. గత నెల 31 వ తారీకు మంగళవారం రాత్రి ఇద్దరు ఇంట్లో నుండి వెళ్లిపోయారు. ఈనెల 2వ తేదీ గురువారం రాత్రి వైరా రిజర్వాయర్ వద్ద చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

**ఘటన పట్ల పలు అనుమానాలు..:** జరిగిన ఘటన పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైరా రిజర్వాయర్ నిర్మానుష ప్రాంతం కావడంతో ఎవరైనా అగంతకులు చంపి చెట్టుకు వేలాడదీసి ఉంటారని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి వైరా పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు పోలీసులే తెలపాల్సి ఉన్నది.

---

# నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..

**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-నవంబర్ 3:**

అక్రమంగా నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం దుమ్ముగూడెం పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు ఎస్ ఐ పోటు గణేష్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం మధ్యాహ్నం నర్సాపురం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు ఈ క్రమంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద వస్తూ పోలీస్ వారిని చూసి కంగారు పడుతూ కనిపించగా పోలీసులు ఆ వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 8 లీటర్ల నాటు సారాయి దొరికింది పోలీసులు అక్రమంగా తరలిస్తున్న నాటు సారాయిని నాటు సారా ఈ తరలించడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్నీ స్వాధీనం చేసుకుని నిందితుడుని అదుపులోకి తీసుకుని విచారించగా నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం గుండువారిగుడెం గ్రామానికి చెందిన మాలోత్ రాంపతి అని తెలిసినట్లు. ఇతర ప్రాంతాలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి నాటు సారాయిని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నానని నిందితుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు అతని వద్ద నుండి నాటు సారాయి ని, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని , అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించగా ఎస్ ఐ కేశవరావు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల నిబంధనలను

# ఉల్లంఘిస్తున్న పార్టీలు

## సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి కా. నున్నా నాగేశ్వరరావు ధ్వజం

- ఎన్నికల బంధనలను ఉల్లంఘిస్తున్న పార్టీలు
- అధికారులు ప్రలోభాలకు స్వేచ్ఛనిస్తున్నారు
- వ్యవసాయ మార్కెట్ వద్ద ఉన్న తనిఖీ కేంద్రాన్ని ఎత్తివేయాలి!
- విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**




జిల్లాలో అధికారులు, పార్టీలు యదేచ్ఛగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న, ఎన్నికల అధికారులు మాత్రం వారిని పట్టించుకోకుండా స్వేచ్ఛగా వదిలివేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం లోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో రెండు నెలల నుండి అధికారపక్షం ప్రధాన ప్రతిపక్షాల మధ్య ప్రజలు నాయకులను వివిధ పార్టీల ప్రతినిధులను లక్షల తో కొనుగోలు చేయటం రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం జిల్లాలోని జరుగుతుందని అన్నారు. ఉదయం ఒక పార్టీలో చేరిన వారు సాయంత్రం మరో పార్టీలోకి చేరుతున్నారని ఇలా మూడుసార్లు మారిన వాళ్లు కూడా ఉన్నారని కొంతమంది ఒత్తిళ్లకు గురై పార్టీలు మారుతున్నారని, బలవంతంగా మారుతున్నారని అంటున్నారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని బారసారాలు నడుస్తున్నాయని ఒక కార్పొరేటర్ 25 నుంచి 35 లక్షలు బేరాలు నడుస్తున్నాయని ఉన్న పార్టీలో నుంచి మరో పార్టీకి పోతే 25 లక్షలు తిరిగి అదే పార్టీలోకి వస్తే 35 లక్షలు ఇంత ఓపెన్ గా బేరసారాలు జరుగుతుంటే ఎన్నికల అధికారులు నిఘా వ్యవస్థ నిఘా బెట్టేయమని, ఇంటిలిజెన్స్ వర్గాలు ఇలా అన్ని పని చేస్తున్న ఇవన్నీ యదేచ్ఛగా జరుగుతున్నాయని అన్నారు ఎన్నికల నిబంధనలు పార్టీలు బాహాటంగానే ఉల్లంఘించి నాయకులను కొంటున్నట్టు అమ్ముతున్నట్టు ఓపెన్గానే జరుగుతున్న నిఘావర్గాలు ఇన్ని జరుగుతున్న ఎక్కడా కూడా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని వచ్చిన అధికారులు ప్రలోభాలకు స్వేచ్ఛని ఇస్తున్నారని, కొనుగోళ్లు అమ్మకాలు స్వేచ్ఛగా జరుగుతున్నాయి తప్ప, ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా జరగడం లేదని అభిప్రాయ పడుతున్నామన్నారు. అధికారులు ఎన్నికల నిబంధనల పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు సామాన్యులు తమ అవసరాల కోసం డబ్బులు తీసుకుంటే వేరే దగ్గర నుంచి డబ్బులు తీసుకొచ్చిన అధికారులు పట్టుకొని సీజ్ చేస్తున్నారని అన్నారు ఇప్పటివరకు కోట్ల రూపాయలు సీజ్ చేశారని పేర్కొన్నారు. రైతులు తమ పండించిన పంటలు డబ్బులు తీసుకొని వెళుతున్న వాటిని తీసుకుని వెళ్తుంటే రైతులకు ఇచ్చే డబ్బులు సైతం పట్టుకుంటున్నారని ఈ క్రమంలో రైతులు ఒట్టి చేతులతో ఇంటికి వెళ్తున్నారని అన్నారు ఎన్నికల నిబంధనల ప్రకారం బ్యాంకు నుంచి కానీ రసీదులువై ఉంటే తీసుకెళ్లొచ్చు అని చెప్తున్నారని కానీ అధికారులు అవేవీ పట్టించుకోకుండా వారి టార్గెట్ల కోసము ఏమో కానీ ఆ డబ్బుల్ని, వాటికి సంబంధించిన పేపర్లు చూపిస్తున్నప్పటికీ అధికారులు పట్టించు కోకుండా సీజ్ చేస్తున్నారని అన్నారు. దీంతో ప్రజలు, రైతులు, వ్యాపార లావాదేవీలు జరగకపోవడం వలన నష్టపోతున్నారని, తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం దీనిని సవరించాలని రైతులకు, వ్యాపారులకు, ప్రజలకు రసీదులు ఉన్నప్పటికీ సీజ్ చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. నిబంధనల ప్రకారం రసీదులు ఉన్న డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యాపారులు లావాదేవీలు సరిగ్గా జరగాలంటే వ్యవసాయ మార్కెట్ వద్ద ఉన్న తనిఖీ కేంద్రాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యని నివారించాలని డిమాండ్ చేశారు. గురువారం ముగ్గురు వ్యాపారుల ఒక్కొక్కరి వద్ద నుండి మూడు లక్షల రూపాయలు పట్టుకున్నారని దీనివల్ల రైతులు వ్యాపారులు మార్కెట్లో ఆందోళన నిర్వహించారని తెలిపారు. దీంతో కొన్ని గంటలపాటు మార్కెట్లో కొనుగోళ్లు స్తంభించాయన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఓటర్లకు పంచడానికి మద్యాన్ని నిలువలు భారీగా ఉన్నాయని, ఇప్పటికే ప్రచారాలకు తిరిగేవారికి మద్యం సరఫరా చేస్తున్నారని అంతేకాకుండా ఇంకా నిలువలు ఉంచారని దీనిపై ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే డబ్బులు పంచడానికి జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి 50 కోట్ల రూపాయలు నియోజకవర్గాల్లో చేరుకున్నాయని తెలిపారు దీనిపై అధికారులు నిఘా పెడితే ఆ డబ్బులు దొరికే అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ ఎన్నికల్లో ఓట్లు ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛంగా జరగాలంటే అరుణ్ నిల్వవించిన డబ్బులను పట్టుకుంటే స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరుగుతాయి అన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే బదులు ఇలాంటి డబ్బులు పట్టుకుంటే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఎన్నికల్లో ప్రలోభాలు అక్రమాలు జరగకుండా ఉంటాయని స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరుగు తాయని కోరుతున్నామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, నవీన్ రెడ్డి , ఖమ్మం అర్బన్ నాయకులు యస్.కె.మీరా, ఖమ్మం త్రీటౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు